ప్రణయలేఖలు

"ఏమిటే వెంకీ, అంత సంతోషం...?"

.....

"నిన్నే నే.....!"

".....అమ్మగోరూ....." బాగా సిగ్గుపడిపోతో అంది.

"ఏమిటే? ఏం జరిగిందే నీ సంతోషం సంతకెళ్ళా!"

"మరేమోనండీ.....!"

"ఏమిటే, మాటే రావడంలేదు! మీ ఆయన దగ్గిర్నుంచి ఉత్తరం వచ్చిందేమిటి?"

"మరే...మరేనండమ్మా" నిండైన సంతోషంతో అంది వెంకి.

"నేనప్పుడే అనుకున్నా" అంది జమున చిన్న నవ్వు వలకపోసూ...

వెంకి రామారావుగారి యింట్లో పని మనిషి. వయస్సు పద్దెనిమిదిఉంటుంది. మనిషి చిక్కగా బొద్దుగా ఉంటుంది. పెళ్ళంటే అయిందిగాని, ఆ రామిగాడు ఇంటిపట్టున ఉంటేనా! అబ్బే! ఎప్పుడూ ఆ ఇంజనీరుగారితో కాంపులు...సంవత్సరానికి మహాఅయితే ఒకనెల ఉంటాడేమో. వెంకి రామారావుగారి యింట్లో నౌకరీకి చేరి దగ్గిర దగ్గిర నాలుగేళ్ళేనా అయిఉంటుంది. వెంకి తలికూడా వారింట్లోనే నౌకరీచేసి పింఛను పుచ్చుకుంటే, ఆ ఖాళీలో ఆమె కూతుర్నే పెట్టి భర్తీచేశారు రామారావుగారు వంశపారంపర్యాన్నుకు పోవటానికి వీల్లేదని ఉద్ఘాటిస్తూ...రామారావుగారి వయస్సు నాలుగుస్థర పుష్కరాలు దాటింది. మొన్నీమధ్యనే పాపం భార్యావియోగంతో సగం క్రుంగిపోయారు. ఆయన పక్కన్నే కూతురు జమున...మొన్ననే ఇంటరు ప్యాసయింది. ఇహ పెళ్ళి చేసెయ్యాలని రామారావుగారి పట్టుదల. కాని ఒక్కపారి విసుగేసి

"ఎంత ప్రయత్నం చేసేమాత్రం ఆ దైవబలం ఉండొద్దుటండీ...ఎప్పటికయ్యే యోగం ఉందో, ఏమో..." అనేవారు.

ఇహ మనం కథకి అడ్డం పడదాం.

"ఏవిటే, ఏమిటి రాళాజేమిటి నీ మొరుగు?"అంది జమున పుస్తకంతిరగేస్తూ...

"పరే..." అంది నిస్పృహతో వెంకి.

"ఏమో అలా అంటున్నావ్!"

"అబ్బే, అంతచదువే ఉంటే యిహ లేనిదేముందండమ్మా" చిక్కమొహంతో అంది వెంకి.

"అయితే నీకు చదవడం రాదన్నమాట?" ఆశ్చర్యంగా అడిగింది,జమున.

"నిజంగానండి, పట్టండి...అమ్మగారు కాస్త యీ ఉత్తరం చదివి పెట్టండీ మీకు పుణ్యముంటుంది..." బ్రతిమాలింది వెంకి.

'పాపం!' అనుకుంది జమున నీలంరంగు కవరు విప్పుతూ!

"నా చిట్టిప్రియా వెంకీ!

కోయిల తనస్నేహితుణ్ణిపిలుస్తోంది...చంద్రుడు కలువల్ని ఆహ్వానిస్తున్నాడు. పిల్లతెమ్మెరలు లేత గులాబీలని దూసుకుపోతున్నాయ్! కాని నేను...? నేను ఏకాంతంగా ఎన్నిపగళ్ళు, ఎన్నిరాత్రుళ్ళు గడిపేస్తున్నానో అంచనాకి అందకుండాఉంది. నీకు ప్రేమలేఖ రాద్దామని ఎన్నిరీముల కాగితాల్ని పాడుచేశానో, నా జమాఖర్చు చూస్తే నీకే తెలుస్తుంది...నేను ఎన్నోకలలు పగలు రాత్రీకూడా కంటున్నాను. అందులో ఎన్నిమేడలు కనిపించాయనుకున్నావ్! ఆ మేడలకిటికీ చువ్వలకి, బ్రమ్పుచ్చుకుని పాలిమార్రంగు వేస్తూ నువ్వే కనుపిస్తున్నావ్! నిజంగా నా ప్రేమే ఒక వజ్రమయి ఉంటే దాన్ని ఆకెరకాలుగా కోసేసి నీకు నెక్లెసుచేయించి ఉండేవాణ్ణి...ఓ నాహృదయ కుసుమమా! నీకు ప్రేమసామ్రాజ్యపు టేలలు బాగా తెలియనటు కన్పిస్తోంది. కాని నువ్వే ఆ సామ్రాజ్యానికి రాణివి! జవాబు తిరుగుటపాలో రాస్తావుగా ... రావుడు."

"ఏవిటే రాసి గాడికి యింతచదువుందా! ఎప్పుడూ చెప్పలేదూ!" కుతూహలంగా అడిగింది జమున.

"అబ్బే అడిమొహం! అడిశంరాదండమ్మా...ఇంతకీ అమ్మగారూ! మీరు చదివిందానికి అర్థంఏటండీ..."

జమున కీ ప్రశ్న వినిపించలేదు. మెదడు తీవ్రంగా పనిచేస్తోంది..."ఎవరు ఉత్తరం రాశారు?" ఇదే ఆమెకి అంతుదొరకుండా ఉంది. ఆలోచన తీవ్రంఅయింది...

"ఆ...ఇదిగో ఇలా చూడువెంకీ...మీ ఆయన ఎక్కడ పనిచేస్తున్నాడన్నాడ్! ..."

"ఆ డెవడో ఇంజినీరంటండీ...ఎప్పుడూ కాంపులు. ఒక్కక్షణమయినా మాఆయన్ని యింటికాడుండనివ్వడు...ఏవిఁకాంపులో ఏమో!" చెప్పుకుపోతోంది వెంకి.

"ఆ...! ఇది తప్పకుండా ఆ యింజనీరే వ్రాసిఉంటాడు" అనే నిర్ణయానికి వచ్చింది జమున. ఆ ఉత్తర సారాన్నంతా, విడమర్చి గడగడా చెప్పేసింది జమున.

"ఆ....చూడండమ్మగారూ.... నాకూ చదువుగట్రా ఏమీరాదూ! దీనికాస్త జవాబుకూడా మీరేరాసి పుణ్యంకట్టుకోండి. అబ్బె మరేంలేదు...రెండే ముక్కలు... 'నేనిక్కడ బాగానే ఉన్నానని' అంతే... మరొస్తానండమ్మా...మర్చిపోకండే..." మెల్లిగా సాగింది వెంకి.

కలం, కాగితం తీసుకుంది జమున.

2

"దణ్ణాలండి!"

"ఒరే! రావిఁగా! నీకేం మతిపోతోందా! పొదునవనగా పోయావ్. అప్పుడే పన్నెండు కావస్తోంది...ఇహేంతిండీతిప్పలు అక్కరే!" కొంచెం విసుక్కున్నారు యింజనీరుగారు...

"ఇయాల ఉత్తరంవచ్చిందండి"నసిగాడు రావుడు.

"ఉత్తరం? ఏం ఉత్తరంరా? ఓహో మొన్న నీ పెళ్ళానికిరాసిన ఉత్తరం జవాబా! అలా చెప్పితగలడు మరి!...ఆ! ఏలా వుందిట..."

"బాబూ! అంత చదువొస్తే ఆరోజున మీ చేత ఎందుకు ఉత్తరం రాయించుకుంటానండీ!"...

చిన్నబుచ్చుకున్నాడు రావుడు...

"ఊ...ఇలాతే" అని పుచ్చుకుని చదవసాగారు యింజనీరుగారు.

ప్రియమయిన భర్తగారికి...

నమస్కారములు. మీ ఉత్తరం చూసి భలే ఆశ్చర్యం...బాగా ఆసహ్యం రెండూ వేళాయ్! ఇక్కడున్నప్పుడు బాగానే ఉండేవాడివి...అక్కడికి వెళ్ళాక బాగా చెడిపోయి సన్నాసివయిపోయావ్! దీని

★ ప్రళయ లేఖలు ★

గంటికీ ఆ ఇంజనీరుగారికే కారకుడు... వాడికి సౌభ్యకుయిసంతవరకూ దూరంగా ఉంటూ ఉండు...వాడి వరవడూ నీ తుచ్ఛుడు లాగా ఉన్నాడు. మీ మేలు నే శత్రువూ కోరుతూ...మీ వెంకి"

ఇంజనీరుగారి ముఖం వివర్ణమయింది. పీటంటో అతడు తుచ్ఛుకొన్నట్టు బాధపడ పోగాడు...ఏదో వాడికి నచ్చ జెప్పి తప్పించుకు నేటప్పటికి దేవుడు కనిపించాడు.

3

మరి నాలుగురోజులికి వెంకి ఉత్తరం వచ్చింది రాత్రుడు దగ్గర్నించి...పరిగెట్టు కుంటూ వచ్చింది జమున దగ్గరికి...

"ఏవిటే ఆకంగారు?" నవ్వుతూ అడిగింది జమున.

"మరేమోనండి ఉత్తరమండి...వచ్చిం దండి!"

"ఎక్కణ్ణుంచి...ఓళ్లో మీ ఆయన దగ్గర్నుంచా? ఏదీ..." కుతూహలంగా విప్పింది జమున తన అమ్మ ఎలాపని చేసిందో తెలుసుకోవాలని...

"ప్రణయరూపిణీ... వెంకికి నా ఆశీస్సులు...

నీ రాంభాణం లాంటి ఉత్తరం అందింది. అసలు అది నీవు రాసిందేనా అని నా అను మానం...నువ్వు కొత్తయజమానురాలి దగ్గర కొచ్చాక మరీ కళ్ళోట్టక ప్రేమగులా తయా రయ్యావ్! అబిడ చెప్పేమాట లన్నీ సుబ్బ రంగా మూటగట్టి గొయ్యితీసి కప్పెట్టేయ్! తెలిసిందా!.పీలుంటె పైన సిమెంటు మలాము చేయించెయ్! ఏం! మరోసంగతి నువ్వు యజమానురాల్ని ఎంత తొందరలో వదిలేస్తే అంతమంచిది. మా యింజనీరుగారు కూడా అలాగే చెప్పారు. ఇదుగోవెంకి...మా యింజనీరుగారు ఎంత మంచివారనుకున్నావ్!...

వస్తాను...రావుడు."

4

మరోవారం జరిగిపోయింది. వెంకి గబగబా పరిగెట్టుకుంటూ వస్తోంది ... రోజూ ఉన్న హుషారు కనిపించడంలేదు ... ఏదో బాధ ఆమె ముఖంలో కనిపిస్తోంది...

"అమ్మగారూ ... అమ్మగారూ ... " బాధతో ఆవేశంతో పిలుస్తోంది వెంకి...

"ఏవిటే ఆకంగారు ... ఏంజరిగింది?" ఆత్రంగా అడిగింది జమున.

"మా ఆయన వచ్చాడండి" కళ్ళంట జల జలా నీళ్లు కారుతున్నాయి వెంకికి...

"మీ ఆయనొ నే చక్కగా నవ్వాలే చవటా! ఏడుస్తావేమే వెర్రి మొహమా!" అంది జమున.

"అదికాదండీ..." ఏడుపు మరీ ఎక్కు వైంది.

"అరె! ఎందుకే అంతేడుపు...నీ ఏ ఏడుపు ఊడ్చెయ్యా...జరిగిందేవిటో చెప్పేస్తే వ్వే చచ్చుపీనుగా!" అరిచింది జమున.

"అదికాదండీ...మా ఆయనండి...తుపా కీతో కాల్చుకునండి ... చచ్చిపోతానంటు న్నాడండి..." మరీ బిగ్గరగా ఆక్రోశించింది వెంకి.

"ఆ! కాల్చుకుని చస్తాడా! ఏం అదేం రోగం తిన్నగాబతక్కా" స్వరం హెచ్చిం చింది జమున.

"మరేమోనండీ...ఆఇంజనీరుగాడుకూడా వచ్చాటండీ...వాడికింకా పెళ్ళీ, పెటాకులు లేవుగదండీ...మరీ..."

"ఊ...వసే"

"వాడు, మా ఆయన మళ్ళీ తనతో వెంట నేరాకపోతే కాల్చేస్తానన్నాట్టండీ... వాడిచేతిలో చావడం ఎందుకని తనే కాల్చేసుకుంటాట్టండీ...అయ్యో నాపసుబో ..."బాగా బాగదీసి ఏడుస్తోంది వెంకి...

"ఇంజనీరు వచ్చాడూ ...? పిడికిం పోయేకాలం!వాడికేమోపాపం పెళ్ళయిందీ. ...తనేమో ఘోటక బ్రహ్మచారీ...ఏంకి? వాడు పదిరోజు లాగితే పిడి సామ్రాజ్యం పోయిందీ? ఒసేయ్ వెంకీ ... వాణ్ణి ఎలా

(56-వ పేజీ చూడండి)

వసంతోదయంలో ఉల్లాసం

మీకు నేడు, ప్రతిరోజు కూడా

కాష్మీర్ బొకే టాల్కమ్ పౌడర్ మహాల్లాసాన్ని కలిగిస్తుంది! అతిమనోహరమైన దీనిని వెంటనిండా చల్లుకుంటే ఉదయపు ఉల్లాసం కలుగుతుంది ... మరులుగొలిపే సువాసన, చల్లదనం గంటల తరబడి వుంటుంది. చెమటను పీల్చివేస్తుంది ... చర్మం పొట్టురేగకుండా, పెట్లకుండా కాపాడుతుంది... మీ అందాన్ని ఇనుమడింపజేసి, ఆకర్షణశక్తి అధికతరం చేస్తుంది

కాష్మీర్ బొకే

టాల్కమ్ పౌడర్

పురుషులు ప్రేమించే పరిమళం

కాల్గేట్—పామాలివ్ వారి వస్తువు

1806 నుంచి శ్రేష్ఠతకు కాల్గేట్ ప్రశస్తిగాంచినది

న్యూఢిల్లీ లేఖ

కంటివి. వీటిసంతానమే ఉద్యోగాలు. 1951 డిసెంబరులో, రైల్వేలను మినహాయించితే, మిగతా కేంద్రప్రభుత్వ శాఖల్లోని ఉద్యోగుల సంఖ్య 1,42,850. 1957 సెప్టెంబరు నాటికి వీరి సంఖ్య 2,82,449 అయింది. 19-57 లో మొదటి 9 నెలల్లోనూ ఉద్యోగుల సంఖ్య నెలకు సగటున 1700 చొప్పున పెరుగుతూ వచ్చింది.

రూపాయి నాణాల్ని గుండ్రంగా ఎందుకు చేస్తారు? ఒకరినుంచి ఒకరికి త్వరగా చెలామణీ అయ్యేందుకే. ★

తరచుగా మూత్ర విసర్జన

చక్కెరతోగాని లేక చక్కెర లేకుండాగాని తరచుగా మాత్రము వెలువడుట మిక్కిలిప్రమాదకరమైన చిహ్నము. శరీరాన్ని గుల్లచేయడమే కాకుండా యీ వ్యాధి, తనబంధంలో చిక్కిన వారిని ఆరోజుకారోజు మృత్యువుకు ఆహుతిని చేయును. ప్రథమదశలో శారీరక మానసిక శ్రమలకు యిచ్చగించకుండుట, నడుములో నొప్పి, చూపు మాంద్యము, తొడల్లో తిమ్మిరి, నరముల బలహీనతతో యీ వ్యాధి పొడచూపును. పై లక్షణములతోకూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో, అధికదాహం, ఆకలి, గొంతు నోరు యెండుట, దురదలు, కాళ్ళలో పగుళ్లు తూకంతగ్గడం, శరీరమంతా పోట్లు, కీళ్ల నొప్పులు, కంటిపొరలు, కీళ్ళు, గడ్డలు రాచపుండ్లు, యిట్టి భయంకర బాధాకరమైన వ్యాధులు యెన్నో సంభవింపవచ్చును.

"వీనస్‌ధారమ్" మాత్రలు వాడి, అనేక వేలమంది తమబాధల నుండినివారణపొంది మృత్యుకరాళమునుండి రక్షింపబడిరి "వీనస్ ధారమ్" శాస్త్రీయ పద్ధతులమీద, ప్రాచీన యూనానివైద్యవిధానప్రకారం అమూల్య ఓషధుల శాకపదార్థములు, స్వాభావిక జిరముల సారముతో తయారైనవి. మాత్రములో పంచదార, పలుమారు మాత్రవిసర్జనచేయు అవసరము. 2 లేక 3 రోజులలోనే, మీకు చాలాభాగము నివారణగును. కొద్ది రోజులలోనే మీకు సగానికిపైగా స్వస్థత చేకూరినట్లనిపించును. "వీనస్ ధారమ్" కొద్ది వ్యయముతో, సుఖముగా, తేలికగా సేవించవచ్చును. దీనికి ప్రత్యేకపథ్యము లేదు నిరాహారముతో నుండే అవసరంలేదు రోగులు పుష్టికరమైన ఆహారము తినేందుకై రోగులు యిదివరకటికంటే యెక్కువరకాల ఆహారపదార్థములు తీసికొనవచ్చును వివరములు గల ఇంగ్లీషు కరపత్రములు అడిగినచో ఉచితముగా పంపబడును

ధర: 50 మాత్రల సీసా రు. 6-75 ప్యాకింగు పోస్టేజి ఉచితము.

లభించు స్థలము:

Venus Research Laboratory (A. P. W.)
P. O. Box No 587, Calcutta

(40-వ పేజీ తరువాయి)

గైనా యిక్కడకిపంపించు... తెలిసిందా... నాన్నగారూ నేనూ కలిసి విడికింతక్కడెట్టి పంపిస్తాం ... తెలిసిందా! నువ్వేం భయపడకు...వెళ్లు...!" నిర్విచారంగా వెళ్ళింది వెంకి...దీర్ఘంగా నిశ్వసించి కుర్చీలో కూలబడింది జమున...

5

"రామారావుగారు లేరండీ? ..." ఒక పురుషకంఠం పిల్చింది బయటనుంచి.

"ఆ! లోపల ఉన్నారండీ! లోపలికి రండి!" జవాబుచెప్పింది జమున వచ్చినవారు ఎవరా అని పరిశీలిస్తూ. ఇరవై అయిదు ఏళ్ళ స్ఫురద్రూపి. నిల్కు బుష్‌కోటు తొడుక్కున్నాడు ... ఒక్కక్షణం రెప్ప వాల్చకుండా చూసింది జమున...ఎవరీయన? ఏవిధ పాలుపోవడంలేదు...యువకుడుకూడ ఒక్కక్షణం రెప్పవాల్చకుండాచూసి...

"రామారావుగారూ...!" నసిగేశాడు.

"మా నాన్నగారు..." సమాధానం.

ఇంతలో "ఎవరూ" అంటూ రామారావుగారు రానేవచ్చారు జటాయువులా!

యువకుడు లేచి నిలబడి "నమస్కారమండీ"

"ఎవరువాయనా! మీరు?" వృద్ధప్రశ్న.

"నేనండీ! మురళీధరాన్ని...రామవాధంగా రబ్బాయినండీ!..."

"ఓరి నువ్వుట్రా—! ఎంతవాడవయ్యావ్ ...ఏవిటి! అమ్మ నాన్న బాగా ఉన్నారా! ఏవిటి కథ?" ప్రశ్నే పరంపర వస్తోంది.

"ఆ...! అంతా బాగున్నారండీ! ఏదో యిలా యీ ఊరొస్తే మిమ్మల్ని చూసిపోదామని..."

"బాగుంది నాయనా బాగుంది..." అంటూ కూతురికేసి తిరిగి "ఇతను మురళీధరం అని పద్దెనిమిదేళ్ళ క్రితం యీ వూళ్లోఉండేవాడు...వీళ్ళ నాన్నగారు యిక్కడ ఉద్యోగం చేసేవారు! ఆ! గోటికాయ లాడుతూ ఉండేవాడు ఎంతవాడయ్యాడో చూశావా!" అని మురళీధరంకేసి తిరుగుతూ "ఏవి చేస్తున్నావురా నీవిప్పుడు? ఆ మధ్య నేదో ఇంజినీరింగు చదువుతున్నావన్నారు?"

"మరేనండి...చదువయింది...ఇప్పుడు ఆసిస్టెంటు ఇంజనీరుగా పనిచేస్తున్నాను... రావుండని మా నౌఖరు...వాడి దీ వూరే? మీకు తెలుసనుకుంటాను..."

జమున విభ్రాంతురాలైంది. ఒళ్లు గిర్రున తిరుగుతున్నటనిపిస్తోంది...ఈ అవస్థంతా చూస్తూ మురళీధరం ఆమెవైపొక కొంటె నవ్వు విసిరాడు. జమున ఒక్కమాటు చురుక్కునచూసి, గిరుక్కున తిరిగి వెళ్ళిపోయింది లోపలికి.

"దణాలండి బాబయ్యగారూ!"

"ఎవరూ! రావుండా! ఏరోప్పుడొచ్చావ్!"

"నిన్నేనండీ...ఇదిగో పెళ్లికొడుగ్గారు యిక్కడే ఉన్నారే!"

"ఆ! పెళ్ళికొడుకా...ఎవరూ?" ఆశ్చర్యంగా అడిగారు రామారావుగారు.

"మీ అల్లుడుగారండీ...మీ రొప్పకుంటే..."

"ఆ! నా అల్లుడా...!" వళ్లు పరవశమయిపోతోంది రామారావుగారికి. "నా అల్లుడా...ఎంత చలనిమాటచెప్పి నా హృదయాందోళన నివారించావ్...ఇదిగో నా హృదయపూర్వకంగా నీకు మా అమ్మాయిని కన్యాదానంచేసాను...ఇంతకంటె ఆనందం యింకేవుంటుంది!" అన్నారు రామారావుగారు తృప్తిగా!

* * *

"అయితే యిదంతా మీరు ముందు వేసుకొన్న ప్లానే నన్నమాట!" అడిగింది ఆశ్చర్యంగా జమున ఆ నాటి పాలవెన్నెలలో పైడాబామీద కబుర్లుచెపుతూ భర్తతో.

"మరేమిటనుకున్నావ్"

"అబ్బా బలే జితులమారులే మీరూ!" నవ్వుతూ అతని హృదయంమీద వాలిపోయింది జమున. ★

పెండ్లి అయిన తర్వాత పెండ్లికొడుకు వచ్చిన బహుమతులు అన్నీ వెతకసాగాడు.

"ఏమిటి వెతుకుతున్నారు?" ప్రశ్నించింది భార్య.

"మీ నాన్నగారు ఇచ్చిన వెయ్యిరూపాయల చెక్కు ఏమయ్యింది."

నాన్నగారికి పూర్తిగా మతిపోతోంది. ఇంతకుక్రితమే ఆయన దానితోనే చుట్ట వెలిగించుకున్నారు."

—కే. సుభాస్ చంద్రబోస్

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at
The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad